విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

26న బస్సు యాత్ర జయప్రదం చేయండి..!

- హోదా సాధించే వరకు ఉద్యమం
- రౌండ్ టేబుల్‌లో వక్తల పిలుపు

సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 26వ తేదిన గుంటూరుకు విచ్చేస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న రాజకీయ పార్టీలు అన్ని ఒకటై ప్రత్యేక హోదా ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, మేధావులు రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లాలో ఉన్న ప్రజానీకం కూడా కలిసి వచ్చి బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టాలని కోరారు. ఇక్కడ చేసే పోరాటం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చే విధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ ఆనాడు జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి మెడలు వంచైనా ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చి నేడు నరేంద్ర మోదీ, అమిత్ షా దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం వద్ద మోకరిల్లడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఆనాడు కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 5 కాదు 10 సంవత్సరాలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని మోసపూరితమైన మాటలు పార్లమెంట్‌లో పలికి ఐదు కోట్ల ఆంధ్రులను మోసగించారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్ వంటి విభజన హామీలు నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయకుండా సిగ్గు లేకుండా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. టీడీపీ నాయకులు డి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న వైసీపీ ఐదు కోట్ల ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నాయని అన్నారు. సీపీఎం నాయకులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సమస్యలు కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ విభజన హామీలు నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయకుండా ముగిసిన అధ్యాయమని, కొంత మంది ప్రత్యేక హోదా అంశంపై రోజుకొక మాట మాట్లాడుతున్న వారు కళ్ళు తెరిచే విధంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలియజేశారు. జనసేన నాయకులు కొండూరు కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన ద్వారా రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని, వ్యవస్థలను నాశనం చేశారని అన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు గని రాజు, ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన 11 విశ్వవిద్యాలయాల నిధులు గురించి మాట్లాడకుండా మాయమాటలు చెబుతూ మేఘాలపైన పరిపాలన చేస్తున్నారని అన్నారు. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ, కడప ఉక్కు పరిశ్రమ, ఏర్పాటు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నారని అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువకులను చైతన్యపరిచే దిశగా పోరాటాలు రూపొందించి ప్రత్యేక హోదా సాధి స్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ హనుమంతరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు ఆరేటి రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల శివ శంకర్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చిన్నపోతుల శ్రీనివాస్, నాయకులు అరుణ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దుర్గ సాయి, జ్ఞానదీప్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని సంతగుడిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 1993-94 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులతో గడిపిన మధురక్షణాలను నెమరువేసుకొన్నారు. 30యేళ్ల తరువాత కలుసుకొన్న వారు ఒకరికొక్కరు ఆప్యాయతంగా పలుకరించుకొని సరదగా గడిపారు. ఒకరిపై ఒకరు జోక్స్ వేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొన్నారు. కుటుంబ సమేతంగా హాజరై రోజంతా సరదగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు కందిమళ్ళ మురళీధర్, సోమేపల్లి సరళ, అచ్చుల సుబ్బారావు, రసూల్, మహబూబ్ సుభానీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోమటి రామకృష్ణ, నలబోతు రాజశేఖర్, దోసకాయల పుల్లయ్య, పొన్నా లక్ష్మారెడ్డి, గాధంశెట్టి ఆదిబాబు, రామల ఉదయ లక్ష్మీ, అచ్చుల విజయలక్ష్మి, ఆకుల కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాల నివారణకు ఆయుష్ మందుల పంపిణీ



విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని ములకలూరు ఆయుష్ గ్రామంలో ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయుష్ వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. తీవ్రమైన తలనొప్పి, హఠాత్తుగా తీవ్రమైన జ్వరం, ఒళ్లంతా నొప్పులు, శరీరంపైన ఎర్రని దద్దుర్లు, చెవుల నుంచి గాని ముక్కు నుంచి గాని రక్తం కారుట, వాంతులు అవుతూ రక్తం పడుట మలద్వారం ద్వారా రక్తం పడుట ఈ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి వడబోసిన నీటిని తాగాలని, దోమతెరలు వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, దోమకాటు వలన మలేరియా, పైలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధులు వస్తాయన్నారు. వాటి నివారణకు ఆయుష్ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యాక్రమంలో ఆయుష్ యోగా టీచర్ వెంకటాచారి, శ్రీను, శేకర్, రాము, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)జిల్లా నాయకులు జిల్లా పంచాయతీ అధికారి కె.కేశవరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పంచాయతీ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ జీఈఎ జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాష మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ వారి ఉత్తర్వులు ప్రకారం గ్రేడ్-4 కార్యదర్శులకు పదోన్నతి ఇవ్వకపోవడం వలన జోన్ పరిధిలో వీరితో పాటు నియామకం పొందిన పంచాయతీ కార్యదర్శులందరూ జిల్లాలో వెనకబడే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ జీఈఎ జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరావు, నగరశాఖ సహాయ అధ్యక్షులు మహబూబ్ బాషా, మున్సిపల్ ఉద్యోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల కేంద్రమైన నిజాంపట్నంలోని శాఖ గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, సెక్రటరీ ఝాన్సీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు, దినపత్రికలను ప్రతి రోజు పాఠకులకు అందుబాటులో ఉంచాలని వారు సూచించారు. వారి వెంట గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి ఉన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వేదాంత యోగతత్వ శాస్త్రాలతో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన మహోన్నతులు స్వామి వివేకానంద అని టీడీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్.లాల్ వజీర్ తెలిపారు. వివేకానంద స్వామి 160వ జయంతి వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లాల్ వజీర్ మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు స్వామి వివేకానంద అని అన్నారు. ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే...ఆ ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుందని స్వామి వివేకానంద చెప్పిన ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా టీడీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, కాలేషావలి, లంకా మాధవి, లాం నవమి, షాదిక్ బాబు, కార్పొరేటర్ సిటీ బస్సు బాబు, హనుమంతరావు, చిన్నబాజీ, బొబ్బిలి రామారావు, కొమ్మినేని కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లోకేష్ పాదయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం తన కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 27 నుంచి 400 రోజులు 4000 కిలోమీటర్లు 100 నియోజకవర్గాలలో లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు 2.30 లక్షల ఉద్యోగాలకు ఒకటేసారి నోటిఫికేషన్ ఇస్తానని చెప్పారన్నారు. నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ రాక అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. చదువులు మానేస్తున్నారు. రైతులు గిట్టుబాటు ధరలు లేక సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, లోన్లు లేక అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రతిఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబును సీఎంను చేయడంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు.

జీవో వెంటనే రద్దు చేయాలి: శ్యామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాస్వామ్య హక్కు లను కాలరాసేలా ప్రభుత్వం విడదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభు త్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని నిరసన ధర్నా చేపట్టి ప్రతులను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా శ్యామ్యూల్ మాట్లాడుతూ 1861లో బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యమాలను అణచివేయడా నికి జారీ చేసిన జీవోను కోడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.1ను విడుదల చేసిందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ట్రేడ్ యూనియన్ నాయ కులు ఉద్యమాలు ర్యాలీలు ప్రదర్శనలు చేయకూడ దని ప్రభుత్వం జీవో విడుదల చేయటం కార్మికుల హక్కులను హరించటమే అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో నిరంకుశ విధానాలను అప్రజాస్వామికంగా ఇచ్చే ఇటువంటి జీవోలను కార్మికవర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం జీవోను విడుదల చేశామని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అన్నారు. సభలు ర్యాలీలు ప్రదర్శనలు ధర్నాలు ప్రజల సమస్యలు పరిష్కారానికి జరిపే కార్యక్రమాలని వాటిని ప్రభుత్వం జీవో ద్వారా అడ్డుకోవడం సమంజసం కాదని రద్దు చేసేంత వరకు ప్రజా ఉద్యమాలు జరుగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సన్నమూరు శ్రీనివాసరావు, మామిడి బత్తుల అశోక్, సివిల్ సప్లైస్ నాయకులు ఉమామహేశ్వర రావు, ముఠా నాయకుల ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు షేక్ షబ్బీర్ తదితరులున్నారు.

జీవో రద్దు చేసే వరకూ పోరాటం: బూదాల

విశాలాంధ్ర-వినుకొండ: ఉద్యమాల అణచివేతకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో1 రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఏఐటీ యూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం వినుకొండ శివయ్య స్తూపం సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవోను రద్దు చేయాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కట్టబెట్టిన అఖండ మెజార్టీతో ప్రజా రజకంగా పాలన అందించాల్సిన సీఎం జగన్ అందుకు విరు ద్ధంగా ప్రజా వ్యతిరేకతను రోజురోజుకు మూట కట్టుకుంటున్నారని అన్నారు. అసమానతల సమాజంలో బడుగు బలహీన కార్మిక వర్గాలకు రక్షణగా ఉండా ల్సిన ప్రభుత్వం దాడులకు పోలీసులను ఉపయోగించటం దారుణం అన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఒక ప్రక్క ర్యాలీలు, విజయోత్సవాలు, ప్రారంభోత్సవాలను రోడ్లపైనే గుంపులుగా చేరి చేస్తుండగా ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు దళిత సంఘాలు చేపట్టే నిరసనకు మాత్రం జీవో 1ను పేరు చెప్పి అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు ఇప్పటికైనా జీవోని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆరు వందనం ధూపాటి మార్కు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోమవారపు దావీదు, కొప్పర మల్లికార్జున, ముసలయ్య, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు, వ్యాపారుల సంక్షేమానికి సీఎం కృషి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రైతు, వ్యాపారుల సంక్షేమాన్ని పరిరక్షించేందుకు సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని శాసనమండలి సభ్యులు, వైసీపీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. 'ది గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మార్కెట్ యార్డ్‌లోని శ్రీ సిద్ధి వినాయకస్వామి ప్రాంగణంలో గురువారం జరిగింది. దిగుమతి సంఘం మాజీ అధ్యక్షుడు కుర్రి సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన లేళ్ళ అప్పిరెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి రామారావు, కార్యదర్శి దాది నరేంద్ర బాబు, సహాయ కార్యదర్శి షేక్ కరీముల్లా, కోశాధికారి కర్పూరపు కోటేశ్వరరావుతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ మిర్చియార్డు, దీనికి అనుసంధానమైన రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, కూలీలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని చెప్పారు. గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ 100 కోట్లకు పైబడిన టర్నోవర్‌తో ఉమ్మడి రాష్ట్రంలోనే అతి పెద్ద వ్యవస్థగా నిలిచిన చరిత్ర మిర్చియార్డు సొంతమన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ గుంటూరు మిర్చికి ఘాటే కాదు ప్రపంచవ్యాప్తంగా గిరాకీ కూడా ఎక్కువేనన్నారు. మిర్చి యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చొరవతోనే ది చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు చెప్పారు. త్వరలోనే దిగుమతి సంఘం కార్యవర్గంతో పాటు మిగిలిన అన్ని సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మిర్చి యార్డును ఏ విధంగా మరింత ముందుకు తీసుకెళ్ళాలనే అంశంపై సమగ్రంగా చర్చించి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, ఆలిండియా చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెలగ పూడి సాంబశివ రావు, ఎగుమతి సంఘం అధ్యక్షుడు జుగురాజు, కోల్డ్ స్టోరేజి అసోసియేషన్ కార్యదర్శి సురేంద్రబాబు, చిల్లీ పౌడర్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి వై.అనిల్, కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి, దిగుమతి సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తూరి సుధాకర్, వేమెన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రీమియర్ లీగ్‌కు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 23న నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో నియోజకవర్గ యువకులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు మంగళగిరి ప్రీమియర్ లీగ్ పేరుతో సీకే హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్‌లను శుక్రవారం ఉదయం 9.30 గంటలకు మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాలకు సమన్వయకర్త నందం అబద్దయ్య ప్రారంభించనున్నారు. మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లలో నియోజకవర్గ పరిధిలోని 48 జట్టులు పాల్గొననున్నాయి.

ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

విశాలాంధ్ర-దుర్గి : వచ్చే వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా మన అందరిపై ఉందని ఎంపీపీ యేచూరి సునీత అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురు వారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అసెంబ్లీ ఏవిధంగా నిర్వహించుకుంటున్నారో అలాగే మండల స్థాయిలో ఈ సమావేశం ద్వారా ప్రతి ప్రజా ప్రతినిధి, అధికారులు పాల్గొని మన ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి శాఖకు సంబంధించిన అభివృద్ధి నివేదికలు, అభివృద్ధి ఫలాలను మండల ప్రజానీకానికి తెలియజేయటం, ఉన్న సమస్యలను అందరి సమక్షంలో చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. గడపగడపకు కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నాడు-నేడు పనులు పాఠశాల్లో మొదట్లో నత్తనడక నడిచినా ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పోషక లోపం, రక్తహీనత గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించాలని కోరారు. గృహనిర్మాణాలు టార్గెట్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెరిగితేనే మెటీరీయల్ బకాయిలు వస్తాయని, అందుకు ప్రజాప్రతినిధులు అందరూ కూలీలు ఉపాధి పనులకు భారీ ఎత్తున వెళ్ళే విధంగా చూడాలని కోరారు. తొలుత స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు యేచూరి సాయిశంకర్, ఎంపీడీఓ గుప్తా, శివప్రసాద్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ అమీర్ రెడ్డి, ఏఈ ఇస్తేర్ రాణి, ఏపీఎం లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్, హెల్త్ డిపార్ట్‌మెంట్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌టీసీ, విద్యుత్, పశుసంవర్ధక శాఖ, విద్యాశాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసానిచ్చేందుకే 'యువగళం'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వామి వివేకానందుని స్ఫూర్తితో నిరుద్యోగ యువత విద్యార్థి లోకానికి అండగా స్వచ్ఛ స్వతంత్రం కోల్పోతున్న ప్రజానీకానికి భరోసానిచ్చేనందుకే యువనేత నారాలోకేష్ 'యువగళం' పాదయాత్ర అని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలియజేసారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానందునికి నివాళులర్పించే కార్యక్రమంలో భాగంగా యువగళం పాదయాత్రకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయ కులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్ష కాద్యదర్శులతో కలిసి స్థానిక రింగురోడ్డులో కల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహంవద్ద జెండావందనం చేసిన అనంతరం యువగళం బ్యానెర్లు ప్లకార్డులతో కోరిటిపాడు, లాడ్జి సెంటర్ మీదగా అమరావతి రోడ్డులో కల స్వామి వివేకానందుని విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించిన అనంతరం వివేకానందుని జయంతి సంద ర్భంగా పూలమాలలతో నివాళులర్పించారు. సాయి కృష్ణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువతను చైతన్యపరచి వారి అభిప్రాయాలను, ఆకాంక్షలను తెలుసుకోడానికి, ప్రశ్నిం చే హక్కును కోల్పోయిన యువ గొంతుకలకు అండగా నిలిచేందుకు... 400 రోజుల పాటు 4000 కిలోమీటర్ల మేర నారా లోకేష్ పాదయాత్ర జనవరి 27 నుంచి ప్రారంభం అవుతున్నదని, యువగళానికి సంఘీభావంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రజానికమంతా కలిసి కదలా లని కోరారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు అన్నాబత్తుని జయలక్ష్మి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఘని, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, వేమూరి మైనర్ బాబు, షేక్ ఫిరోజ్ పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు.

విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేలా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం జగనన్న గోరు ముద్ద విద్యార్థులందరూ తినేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల అమలు పురోగతిపై అధికారులతో జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మధ్యహ్న భోజనంను విద్యార్థులు 80 శాతం కంటే తక్కువగా తీసుకుంటున్న పాఠశాలలను గుర్తించి, కారణాలను తెలుసుకొని, నూరు శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేలా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తసుకోవాలన్నారు. పాఠశాలలకు కోడిగుడ్లు, చిక్కీలు సకాలంలో సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. బడిబయట ఉన్న పిల్లలను వెంటనే పాఠశాలలో చేర్పించాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల నివారణ కోసం అవగాహన ర్యాలీలు నిర్వహించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. రక్తహీనత ఉన్న విద్యార్థినిలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి స్పష్టంగా కన్పించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో ఓపీ తక్కువగా ఉన్న చోట ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న నాణ్యమైన ఉచిత వైద్యసేవలు, పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించి ఓపీ సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాసరెడ్డి, సీపీవో శేషశ్రీ, ఇన్చార్జి డీఎంహెచ్ఓ డా.హనుమంతరావు, డీఈవో శైలజ, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మోహనరావు, డీపీఓ కేశవ రెడ్డి, డ్వామా పీడీ యుగంధర్ కుమార్ పాల్గొన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా మలిచిన కవి అలిశెట్టి ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు : అక్షరాన్ని ఆయుధంగా మలిచిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు అన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్‌కే హాల్‌లో అక్షరాగ్ని అలిశెట్టి ప్రభాకర్ జయంతి-వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ జగిత్యాలలో 1956 జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ జన్మించారని, జయంతి, వర్ధంతి ఒకే రోజు వచ్చే అతి కొద్ది మంది ప్రముఖులలో ప్రభాకర్ కూడా మిగిలిపోయారని అన్నారు. 18 యేళ్ల ప్రాయంలోనే తన కవిత్వాన్ని చిన్న పదాలతోనే గొప్ప అర్థాలను ఇచ్చేలా రాశారని గుర్తుచేశారు. విలక్షణ కవిగా, చిత్రకారుడుగా, ఫొటోగ్రాఫర్‌గా ఉన్న అయన పీడితుల, బాధితుల పక్షాన నిలబడే కలం కర్తవ్యం అని తెగేసి నిర్దేశించిన నికార్సైన కవి అలిశెట్టి అన్నారు. ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్న కూడా కాసుల కోసం ఎప్పుడు వెతుక్కోలేదని, తాను రాసిన కొన్ని కవితలు సినిమాలలో వాడుకోవడానికి అవకాశం ఉన్న కానీ సినిమాల కోసం వాటిని రాయలేదని అన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతూ 1993 జనవరి 12న అయన మరణించారని చెప్పారు. ఆయనకు నివాళులర్పించడమంటే ఆయన కవితలను స్మరించుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాని, జిల్లా అధ్యక్షుడు చైతన్య, నగర అధ్యక్షులు చిన్నపోతుల శ్రీను, ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్షులు జ్ఞానదీప్, అమరనాథ్, సాయి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

We, **NERUSU RAGHU** and **NERUSU SOWJANYA** parents of **NERUSU JISHITHA** (11 years minor daughter) (Old Name), R/o. Door No.5-42-48/1, Swarna Arcade, Flat No.401, B-Block, 6/10 Brodipet, Guntur - 522002, Guntur District, A.P., have changed our daughter's name to **NERUSU JOSHIKHA**. Hereafter our daughter's name is known as **NERUSU JOSHIKHA**.

CHANGE OF NAME

We, **NERUSU RAGHU** and **NERUSU SOWJANYA** parents of **NERUSU MOKSHITH** (14 years minor son) (Old Name), R/o. Door No.5-42-48/1, Swarna Arcade, Flat No.401, B-Block, 6/10 Brodipet, Guntur - 522002, Guntur District, A.P., have changed our son's name to **NERUSU MONISH**. Hereafter our son's name is known as **NERUSU MONISH**.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 388 / 2022

Between:-
Union Bank of India, Main Branch, Guntur, rep by its Authorized officer/ Chief Manager. ...Applicant
AND
M/s. Paravathi Parameswara Cotton Traders & Others. ....Defendants

To:
D-1: M/s.Paravathi Parameswara Cotton Traders, Rep. by its Proprietor Jamili Tirumalleswara Rao, Office at D.No.5-69-113/1, Flat No.302/A, Swathi Residency, 6/20th Lane, Brodipet, Guntur-522002. Also at:D.No. 4-16-509/2, 19/1 Arundelpet, Guntur City, A.P-522002.
D-2: Jamili Tirumalleswara Rao, S/o Venkateswarlu, R/o D.No. 5-69-113/1, Flat No.302/A, Swathi Residency, 6/20th Lane Brodipet, Guntur-522002.
D-3: Jamili Venkata Bramaramba Devi, W/o. Jamili Tirumalleswara Rao, 5-69-113/1, Flat No.302/A, Swathi Residency, 6/20th Lane Brodipet, Guntur-522002.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **25-01-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

GENERAL NOTICE
IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 98 / 2022

Between:-
Syed Sahul,S/o.Syed Fazlun,R/o.D.No.20-13-59, Chakkalabazar,Sangadigunta,Guntur Town and Dt. ...Petitioner
And
1)Shaik Siraj,S/o.Mahaboob Subhani, D.No.19-7-650, Lanchester Road, Sangadigunta, Guntur Town, 2)Isukapalli Ayyappa Kumar,S/o.Hari Prasad, D.No. 19-15-139,I.P.D.Colony 3rd line,Sangadigunta, Guntur Town,3)Syed Arif Ulla, S/o.Amanulla,R/o. House No.17-1-8,Anandapet, Guntur Town,4)H.D.B. Finance services Limited , Rep.by its Manager, 3rd floor, Guptha's Sqare, A-Block, Shop No.3, No:5-6, Satyanarayana Puram, Kurnool Road, Sixty feet Road, Ongole-523002,5)Aditya Birla Fianance Limited, Rep.by its Manager, House No.5/31/5, 1st floor, 3/14 Brodipet, Guntur,6)Navi Finserv Finance Limited, Rep.by its Manager, D.No.6/3/354, 1 floor, SB Tower, Road No.1, Panjagutta, Banjara Hills, Hyderabad, Telangana-500034,7)Money View Financial Institution Rep.by its Manager, No.17, 3rd floor, Survey, 1A, Dr.Puneeth Rajkumar Road, Kadubeesanahalli, Bellandur, Bangalore-560087, Karnataka State,8)The Official Receiver,Dist.Court Complex, Guntur. ...Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి. నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం **దీ.30-01-2023**కి వాయిదావేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10.30 ని॥**లకు పైకోర్టువారి ఎదుట అక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల అక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 30-01-2023.

S.B. TAJUDDIN
Advocate for Petitioner, Guntur. Cell: 9848355279

జీఓ1పై హైకోర్టు తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర-గుంటూరు : జీఓ నెం.1 అమలును నిలిపివేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఈ జీఓ రాజ్యాంగ విరుద్ధమనీ, న్యాయ పరీక్షకు నిలవజాలదనీ, ఈ తీర్పు ఊహించిన పరిణామమేననీ ఆయన తెలిపారు. భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందనీ, దాన్ని ఉల్లంఘించే చర్యలను న్యాయస్థానాలు అంగీకరించబోవనీ ఆయన అన్నారు. ఇప్పటికే పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, సెక్షన్ల 144లు అమల్లో ఉండగా కొత్తగా ఈ జీఓ అవసరం ఏముందనీ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నిరసన గళాలను నొక్కివేసే నిరంకుశ చర్యలో భాగంగా ఈ జీఓను తెచ్చారనీ, దీన్ని ఇప్పటికైనా రద్దుచేసి విజ్ఞత ప్రదర్శించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాజకీయ పార్టీల కార్యక్రమాలపై వేటు వేసే దుర్బుద్ధితోనే ఈ జీఓ తెచ్చారనీ, తక్షణమే దీన్ని రద్దు చేయకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయం నుంచి నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం జీవో నెంబర్-1 కాపీలను దగ్ధం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోరు విప్పి మాట్లాడే హక్కులను కూడా ప్రభుత్వం హరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ప్రజాస్వామ్య శక్తులు చీకటి జీవో రద్దు అయ్యేవరకు సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ అనుసరిస్తున్న విధానాలు దుర్మార్గంగా ఉన్నాయని, ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ప్రభుత్వం ఈజీవోను విడదల చేసిందని అభిప్రాయపడ్డారు. జీవో నంబర్ 1ని రద్దు చేసే వరకూ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. కొత్త ఏడాది తొలి ఉత్తర్వుగానే ఇలాంటి చీకటి జీవో తెచ్చి ప్రభుత్వం తన పతనానికి తానే బాటలు వేసుకుందని వివరించారు. భావప్రకటనా స్వేచ్ఛను హరించేలా జీవో 1 తీసుకురావడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష,కార్యదర్శులు పేలూరి రామారావు, సీపీఐ నాయకులు నాయుడు శివ, బి భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది, ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకుని దేశ కీర్తిని ప్రపంచ దేశాల శిఖరాన నిలబెట్టాలని స్టెప్ సీఈఓ పీవీ నారాయణ ఆకాంక్షించారు. స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవ వేడుకలు గుంటూరు, పలకలూరు రోడ్డులోని, విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాధిక వెల్లడించారు. స్టెప్, స్వశక్తి, యూత్ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి వివేకనందుడు స్ఫూర్తిగా నిలుస్తారని నెహ్రూ యువజన కేంద్రం సభ్యులు కిరణ్మయి అన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకనంద జీవిత పాఠాలు, సూక్తులు అనే అంశంపై వకృత్వ పోటీలు, వ్యాసరచనల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ రాధిక వెల్లడించారు.

యువతకు స్ఫూర్తి ప్రధాత వివేకానంద

విశాలాంధ్ర-గుంటూరు : భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన స్వామి వివేకానంద జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన బోధనలు ఎప్పుడు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గుంటూరు ఎస్టీయూ భవన్‌లో వివేకానంద చిత్రపటానికి ఎస్టీయూ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు మాట్లాడుతూ 'యువతా మేలుకో..., ఇనుప కండలు.. ఉక్కునరాలే దేశానికి రక్ష. దేశ గతిని మార్చే శక్తి యువతకే ఉంది' అంటూ ఉద్బోధించిన మహా మనిషి వివేకానందుడని తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ డీఏ జోసెఫ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ సీహెచ్ ఉమాలు ప్రసంగించారు.

వివేకానంద స్ఫూర్తిని కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారతీయులందరూ ఐక్యత కలిగిన వారిని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తిని కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం స్థానిక పట్టాభిపురం రహదారిలోని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉత్సాహంగా బీసీల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. యువత పాత్ర ప్రధానమైనదని సూచించారు. స్వామి వివేకానంద ఒక్క వ్యక్తిగా రెండు శతాబ్దాలు అందరినీ చైతన్య పరుస్తూ మరో కొన్ని వేల సంవత్సరాలు ఆదర్శానికి నిలవడానికి పాటించిన పద్ధతులు, విధానాలు నేటి యువత అవలంబించాలని సూచించారు. ఎంతో మంది యువత ఉపాధి ఉద్యోగాలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని వారందరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సముచిత స్థానాలు కల్పించాలన్నారు. బీసీల ఐక్యతతో సామాజిక అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్ కిరణ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయం ముసుగులో.. జోరుగా జూద క్రీడలు

- ముఖ్యనేతల అనుచరుల ఆధ్వర్యంలో బరుల ఏర్పాట్లు
- పోలీసులు హెచ్చరికలు భేఖాతర్
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-రేపల్లె : సంక్రాంతి సంబరాల్లో భాగంగా అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులు తీర ప్రాంతంలో భారీగా కోడి పందాల బరులను సిద్ధం చేశారు. సంప్రదాయం ముసుగులో జూద క్రీడలైన కోడి పందాలు, పేకాట, మూడు ముక్కలాట లాటరీలు, గుండాట, కోతముక్క, బ్రాకెట్టు వంటి క్రీడలు యథేచ్ఛగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని పెనుమూడి - ఓలేరు మార్గంలోని 216 జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న వెంచర్‌లో పదుల సంఖ్యలో బరులు ఏర్పాటు చేశారు. గురువారం పొట్టేల పోటీలు మరియు ట్రాక్టర్ రివర్స్ పోటీల పేరుతో జూద క్రీడలు ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు పగలు రాత్రి నిర్వహించేందుకు అధికార పారీ మండల నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గుంటూరు, కృష్ణ, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోపాటు తెలంగాణా నుంచి భారీగా జూదరులు వస్తారని అంచనాలు వేసుకుని ఆ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. మండలంలోని పెనుమూడితో పాటు మరికొన్ని చోట్ల చిన్న చిన్న బరులను సిద్ధం చేశారు. ప్రత్యేక వీఐపీ గ్యాలరీలతో పాటు రూ.50 వేల నుంచి లక్ష వరకు పందాలు నిర్వహించేందుకు ఒక బరి, రూ.50 వేల లోపు వారికి మరోక బరులను నిర్వాహకులు సిద్ధం చేశారు. పండుగ ముసుగులో మూగ జీవాలకు కత్తులు కట్టి బరిలోనికి దించి వాటిపై లక్షల రూపాయల పందెలు కాయటం పరిపాటి. వన్యప్రాణి సంరక్షణా చట్టాలు కోర్టులను ఆశ్రయించి వీటిపై స్టేలు తీసుకు వస్తున్నా, రాజకీయ నాయకులు వారి అనుచరుల ద్వారా జూద క్రీడలు నిర్వహించేందుకు చేయూతనిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోడి పుంజులకు కత్తులు కట్టకుండా జింకినీ పందెలు వేయాల్సి ఉండగా దానిని విస్మరించి నైపుణ్యం కలిగిన వారి చేత కత్తులు కట్టించి పందాలు వేస్తారని జూదరులు చెబుతున్నారు. కోడి పందెలు జరిగే ప్రాంతంలో విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేయటం విశేషం. ఇవికాక నియోజకవర్గంలోని నగరం, నిజాం పట్నం, భట్టిప్రోలు మండలాలలో బరుల ఏర్పాటుకు అక్కడి చోటా నాయకులు ఏర్పాట్లు చేసుకున్నారు. పోలీస్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించటం విమర్శలకు తావీ స్తుంది. కోడి పందెలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామంటూ ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

పంట పోలాలలో కోడి పందెల బరులు

పోటీలకు వచ్చిన పొట్టెళ్ళు

యువత పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : యువత పట్టుదలతో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. బాపట్లలోని శ్రీ భావపురి విద్య సంస్థలలో శ్రీ స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజనోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో సాధ్యం కానిది ఏది ఉండదని సాధించాలనే పట్టుదల, కసి ఉంటే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. భావపురి కోచింగ్ సెంటర్ నందు ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులు వారి లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధపడితే విజయం సాధించవచ్చునో విద్యార్థులకు వివరించారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ నందు హోంగార్డ్స్, కానిస్టేబుల్స్, సచివాలయ మహిళా పోలీసులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది 2023 పోలీస్ రిక్రూట్మెంట్ నందు ఎస్ఐ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వ్రాత పరీక్షలకు, ఈవెంట్స్‌కు స్థానిక శ్రీ భవపూరి విద్యాసంస్థలు నందు ఉచిత శిక్షణ ఇవ్వటం శుభపరిణామం అన్నారు. ప్రణాళికతో మోడల్ టెస్ట్‌లు రాస్తూ ఇష్టంతో కష్టపడి ఉద్యోగాలు సాధించాలన్నారు. భావపురి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సోషల్ సర్వీస్ చేస్తున్నారని నిరుద్యోగులకు ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారని పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఎస్ఐ పోటీ పరీక్షలకు సిద్ధమవు తున్న వారికి కూడా కోచింగ్ ఇవ్వవలసిందిగా కోరగా అంగీకరించి ఉచితంగా శిక్షణ ఇవ్వదానికి ముందుకు వచ్చారన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ భావపురి విద్యాసంస్థలలో శిక్షణ పొందుతూ మోడల్ టెస్ట్ లలో విజేతలైన పిట్టు శివారెడ్డి, కుక్కల బ్రహ్మారెడ్డి, షేక్ అజాం ప్రతిభావంతులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు, రామకృష్ణ సేవా సమితి కర్లపాలెం అధ్యక్షులు తిమ్మరాజు సుబ్బారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, బాపట్ల పట్టణ సీఐ పి.కృష్ణయ్య తదితరులున్నారు.

వైసీపీ పాలనను తరిమికొట్టండి: చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: వైసీపీ అవినీతి పాలనను తరిమి కొట్టాలని నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక 27వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చదలవాడ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసరాల నుంచి చెత్తవరకూ పన్నులు విధించి ప్రజలను పీడిస్తున్నారన్నారు. త్వరలో టీడీపీ ప్రభుత్వం రానుందన్నారు. నరసరావుపేట ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు చైతన్యవంతులై వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకుమాను వెంకట్రావు, కోడూరు రాము, స్వస్తిక్ సూరి, కొట్టా కిరణ్, వనమా పవన్, మన్సూన్ షరీఫ్, షేక్ మీరావాలి, షేక్ మాబు, కడియం కోటి సుబ్బారావు, కోవూరు బాబు, రసూలు, సత్యం, కళ్యాణం రాంబాబు, నాగవరపు ప్రసాదు, నరసింహారావు, గిద్దల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు అర్జునరావు మృతి బాధాకరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: టీడీపీ సీనియర్ నాయకుడు 113తాళ్ళూరు గ్రామానికి చెందిన గేరా అర్జునరావు మృతి బాధాకరమని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. అర్జునరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న శ్రావణ్‌కుమార్ మండల నాయకులతో కలిసి అర్జునరావు మృత దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని, సేవలు మరువ లేనివని మౌనం పాటించి అర్జునరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మండల నాయకులు పుల్ల గూర సీతారామరాజు, పచ్చల రత్నరాజు, అంచుల నాగేశ్వరావు, ఏడుకొండలు, కొరివి వినోద్, ఆరెపున్నారెడ్డి, చుక్కా రామకోటయ్య, కాళ్ళరాజు, పెరికల భాస్కరావు గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఓ నెం.1ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-తాడికొండ : జీఓ నెం.1ని తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజధాని కేంద్రమైన తుళ్లూరులో గురువారం జీఓను రద్దు చేయాలని రాస్తా రోకో నిర్వహించారు. బ్రిటిష్ కాలం నాటి జీఓను ప్రభుత్వం తీసుకురావటం సరికాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు ఆందోళన చేసే హక్కు ప్రతిఒక్కరికి ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఖమ్మంపాటి దేవుని దయ, నాగమల్లేశ్వరరావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, నరేంద్ర, చిన్నారి కాసిం పాల్గొన్నారు.

సర్కార్‌పై తిరుగుబాటు తప్పదు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పౌర హక్కులకు భంగం కలిగిస్తూ రాజ్యాంగం హక్కులు కాలరాస్తే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని, ప్రజాస్వామ్యానికి సంకెళ్ళు వేస్తే ప్రజలు తిరగబడతారని జారీ చేసిన జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడు మండల కేంద్రమైన పెదకూరపాడులో గురువారం నిరసన వ్యక్తం చేసి జీఓ కాగితాలను దగ్ధం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు పాదయాత్రలు, ఓదార్పు యాత్రలు, రోడ్ షోలు, రోడ్లపై సభలు, సమావేశాలు, దీక్షలు నిర్వహించవచ్చు కానీ ప్రతిపక్షాలు, ప్రజలు చేయకూడదా అని ప్రశ్నించారు. సీనియర్ ఏఐటీయూసీ నాయకులు టి.ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం జగన్ ఒక్కడికే హక్కులు కల్పించలేదని చెప్పారు. ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ రాబట్టడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు శేఖర్, నాగేశ్వరరావు, ప్రసాద్, రత్నం, రాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జీవో1 నిలిపివేత హర్షణీయం: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యలను ప్రశ్నించే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలపై ఉక్కు పాదం ఉపేందుకు ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకు వచ్చిన జీవో నెంబర్ వన్‌ను హైకోర్టు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పలనాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. నల్ల చట్టాలతో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హైకోర్టు ఉత్తర్వులు చెంపపెట్టని వారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని, అందులో భాగంగానే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీవో నంబర్ వన్ రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించారని మారుతి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

టీడిపి హర్షం... రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపేందుకు వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ ను హైకోర్టు నిలిపివేయటం పట్ల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ రవీంద్రబాబు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పిడిఎం హర్షం.. సమస్యలను ప్రశ్నించే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను అణగదొక్కేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ హైకోర్టు నిలిపివేస్తూ ఇంటర్మ్యాలు జారీ చేయడం పట్ల పిడిఎం రాష్ట్ర నాయకులు నల్లపాటి రామారావు హర్ష వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు.

ఉచిత బియ్యం బోర్డులు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నందున ప్రతిఒక్క రేషన్ షాపు వద్ద, ఎండీయూ వెహికల్ వద్ద ఉచిత బియ్యం బోర్డులను ఏర్పాటు చేయాలని రేషన్ డీలర్లకు, ఎండీయూ వెహికల్ ఆపరేటర్లకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి కోటేశ్వరరావు సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురజాల ఎంఎల్ఎస్ పాయింట్లో హమాలీలకు గురువారం యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.అద్దయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సెనగల శివ నాగిరెడ్డి, తహశీల్దార్ మీసాల దానియేలు తదితరులు పాల్గొన్నారు.

సీఐకు శుభాకాంక్షలు తెలిపిన ఆటో వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని వెనిగండ్ల ఆటో కార్మిక సంఘం కార్మికులు ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బండారు సురేష్ బాబును గురువారం కలసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ ఆటో వర్కర్స్ అందరూ డ్రెస్ మెయింటింగ్ చేస్తూ లైసెన్స్, సీబుక్‌లతో పాటు క్రమశిక్షణతో ఉండాలని, ఆటోలను సీరియల్లో పెట్టుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, అసాంఘిక వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రయాణికులు దేవుళ్లతో సమానమని వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, కేతినేని అగస్టీన్, పాటిపండ్ల డేవిడ్ రాజు, బుల్ల బాబురావు, ఎస్.సత్యనారాయణ, కోట్లు దుర్గారావు, తిరుమలరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర పాలనను గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలో తగిన బుద్ధి చెబుతారని టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొనుగుపాడు, అమీనాబాద్ గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి శ్రావణ్‌కుమార్ పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నా వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, వైసీపీ పాలనా విధానంపై శ్రావణ్‌కుమార్ మండిపడ్డారు. అమీనాబాద్‌లో 100 మంది శ్రావణ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మండల నాయకులు మండవ నరసింహారావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, హరిబాబు, కృష్ణ, అమరయ్య, పచ్చల రత్నరాజు, సీతారామరాజు, మంచాల చెన్నయ్య, బత్తుల రమేష్, బుజ్జి, బత్తుల వేణు పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు: స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క యువకుడు మంచి మార్గంలో నడవాలని గ్రంథాలయ అధికారి జి.శ్రీనివాసరావు అన్నారు. ఈపూరు గ్రంథాలయంలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు విని ప్రపంచంలో మిగతా దేశాలు మన దేశ గొప్పతనాన్ని అర్థం చేసుకుంటున్నాయని స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఇంటింటికి ప్రచారం చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడిచి దేశ ఐక్యమత్యకు నిదర్శనంగా నిలవాలని విద్యార్థి, యువకులను కోరారు. యువత మంచి మార్గంలో ప్రయాణించాలని దానికి వివేకానందుని జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, కొరిటెపాడు, సాయిబాబారోడ్డు, డోరు నెం.4-5-57రు కాపురస్తులు **లేటు శిరిపురపు వెంకటరామిరెడ్డి గారి కుమారుడు శిరిపురపు రామలింగారెడ్డి (సెల్ : 95732 99939)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం. B5942461** ఒరిజినల్‌ను **ది.29-12-2022**న రెడ్డిపాలెం ఇన్నర్ రింగురోడ్డు నుండి ఆర్‌టీఏ ఆఫీసుకు టూ వీలర్‌పై వెళ్లుచుండగా పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

TENALI MUNICIPALITY

E-procurement Shot Tender Notice

EPTC NIT No.23/2022-2023/ General Fund Online tenders are hereby invited from the contractors /contracting agencies for No. of Works : 11 for the amount of Rupees in E.C.V. Amount **Rs.40.00** Lakhs. The tender document is available for download from **Dt : 13-01-2023 (04.00pm)** onwards and last date for bid submission is **Dt : 24-01-2023 (4.30pm)** through Further details can be seen at 'e' procurement market Place i.e., **"www.apeprocurement.gov.in"**

COMMISSIONER, TENALI MUNICIPALITY

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ పరిధిలోని 8 మంది బాధితులకు వచ్చిన 13 లక్షల 61 వేల రూపాయల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులను శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పట్టణంలోని పెద్ద నాల్సా బజారుకు చెందినా షేక్ హీనా, షేక్ ఆయేషా, మొహమ్మద్ ఫైజుల్లా ఖాన్ గుండ్లకమ్మ వాగులో ప్రమాదవశాత్తు జారి పడి చనిపోయారని, వీరి తల్లి, తండ్రులు కష్టపడి కూలీ పనులు చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకున్నారని తెలుసుకొని తాను మరియు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కృషితో జగన్మోహన్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి వారికి సీఎం ఆర్థిక సహాయ నిధి ద్వారా ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలను మంజూరు చేయించామని తెలిపారు. అంతేకాక, అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 5 మందికి సీఎం ఆర్థిక సహాయ నిధి ద్వారా రూ.7,61,000 చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి యువతకు వివేకానంద స్ఫూర్తి

విశాలాంధ్ర - నిజాంపట్నం : నేటి యువత స్వామి వివేకానందని స్ఫూర్తిగా తీసుకోవాలని నిజాంపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె.గౌరీ శంకర్ అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నిజాంపట్నంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివేకానంద జీవితం గురించి వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం గౌరీ శంకర్ మాట్లాడుతూ యువశక్తి అణుశక్తి కంటే బలమైనదని, యువజన చైతన్యమే లక్ష్యంగా దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడు వివేకానంద అని కొనియాడారు. అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం గుర్తించేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కే బాబ్జి, డి.బసవరాజు, సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పిట్టలవానిపాలెం - విశాలాంధ్ర : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిట్టలవానిపాలెం మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చందోలు ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. గురువారం స్థానిక చందోలు పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించుటలో ఏ చిన్న విషయంలో కూడా నిర్లక్ష్యం వహించబోమని స్పష్టం చేశారు. ఎవరైనా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడిన చర్యలు తప్పవని, కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పండుగను సాంప్రదాయంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

గ్రంథాలయం ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలోని శాఖ గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, సెక్రటరీ ఝాన్సీ ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రంథాలయ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు వారి వెంట గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు, గ్రంథాల అభివృద్ధి కమిటీ మెంబర్ బేతాళం సుబ్బారాజు ఉన్నారు.

చోరీ కేసులో ముద్దాయిల అరెస్ట్

విశాలాంధ్ర-తెనాలి : ఈనె2న స్థానిక నాజరుపేటలో జరిగిన దొంగతనం కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసి గురువారం కోర్టులో హాజరుపరిచారు. పుట్రేపు రత్నకుమారి ఇంటిలో దొంగతనం చేసిన చిలుమూరి నాగరాజు, పోతురాజు సాయికుమార్, పిల్లి సురేష్‌లను వన్‌టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి అతి తక్కువ కాలంలో కేసును ఛేదించారు. నేరం చేయడానికి వినియోగించిన బజాజ్ ఆటోను, 5 లక్షల 92 వేల 720 రూపాయల నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో సమర్థవంతంగా ఛేదించిన వన్‌టౌన్ సి.ఐ. కె.చంద్రశేఖరావు, యస్.ఐ. యం.ఉమామహేశ్వరరావే, ఎ.యస్.ఐ. కె.రత్నరాజు, కానిస్టేబుల్ యం.శ్రీనివాసరావులను తెనాలి డియస్‌పి డాక్టర్ కె.స్రవంతిరాయ్ అభినందించారు.

ప్రకటన

నా క్లయింట్‌స్నూ, గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, తుళ్ళూరు గ్రామ, డోరునెం. 1-235రు కాపురస్తురాలు **జొన్నకూటి వీర్లంకయ్య గారి భార్య జొన్నకూటి మీనాక్షి** అనువారు నంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి యజమాని అయివున్నారు. నా క్లయింట్ సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు అనగా శ్రీ గుంటూరు జిల్లా, రిజిష్టరు వారి కార్యాలయములో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు **నెం. 3376/ 2000, తేది.26-04-2000**ను మరియు ఇతర కాగితములను ఒక కవర్ నందు పెట్టుకొని జిరాక్స్ తీయించుకొను నిమిత్తము ఇంటి నుండి బయలుదేరి తుళ్ళూరు సెంటర్లోని జిరాక్స్ షాపునకు వెళ్ళి చూచుకొనగా నాతోపాటు తీసుకొని వచ్చిన కవర్ మరియు అందులోని ఒర్జినల్ దస్తావేజు, ఇతర కాగితములు కనబడియుండలేదు. వెంటనే సదరు ఒర్జినల్ దస్తావేజు గురించి చుట్టుప్రక్కల వెతికిననూ, విచారించిననూ సదరు దస్తావేజు దొరికియుండలేదు. కావున పై తెలిపిన ఒర్జినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన అడ్రస్సుకు స్వయముగా గాని, రిజిష్టరు పోస్టు ద్వారా గాని అందజేయగలరు. అట్లు గాక సదరు దస్తావేజు దొరికిన వ్యక్తి ఎవ్వరైననూ, వాటిని ఉపయోగించి ఎట్టి లావాదేవీలు జరిపిననూ అవి నా క్లయింటును బైండు చేయజాలవని మరియు అట్టి వారిపై నా క్లయింటు చట్టవరమైన చర్యలు తీసుకొనబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి. గుంటూరు సబ్ డి. గోరంట్ల గ్రామ పంచాయితీ లోని గోరంట్ల గ్రామ డి.నెం. 156రు యు. 7-96 సెంట్లు మింజుమలె యు.0-53.1/2సెంట్లులో వెన్నెల రియల్ ఎస్టేట్ వారి వి.జి.టి వుడా వారి అప్రూవల్ ప్లాను దాఖలా ప్లాటు నెం. 25రు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** నెం. 24రు ప్లాటు స్థలము హద్దు. అ. 45. 0లు, దక్షిణం: ఇతరుల తాలూకు ప్లాట్ల స్థలము హద్దు. అ. 41. 0లు, **పడమర:** నెం. 26రు ప్లాటు స్థలము హద్దు. అ. 450లు, **ఉత్తరం:** అ.40లు వెడల్పు గల రోడ్డు హద్దు. అ. 41. 0లు, యీ హద్దుల మధ్య చ.గ. 205లు లేక చ.మీ 171 - 38ర్లు ఖాళీ నివేశన స్థలము మాత్రం.

కంచర్ల త్రినాథ్ కుమార్
బి.ఎ, ఎల్.ఎల్.బి., న్యాయవాది,
కొలనుకొండ గ్రామం, తాడేపల్లి మండలం,
కొలనుకొండ గుంటూరు జిల్లా 522302
తేది. 12-01-23 సెల్ నెం. 9908015980

పైసలిచ్చిన వారికే పదవులు

ఎమ్మెల్యే తీరుపై వైసీపీ నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి పైసలు ఇచ్చిన వారికి పదవులు కట్టబెడుతుందని మండల వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. ముక్కామల గ్రామానికి చెందిన చెమట పూర్ణచంద్ర రావును మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు శ్రీదేవి తీరును తప్పుపడుతూ తాడికొండ గాంధీ పార్క్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి పనికి శ్రీదేవి డబ్బులు వసూలు చేస్తుందని పైసలు ఇవ్వనిదే పనిచేయడం లేదని మండిపడ్డారు. శ్రీదేవి వ్యవహార శైలిపై గతంలో అధిష్టానానికి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఈ నేప థ్యంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించారన్నారు. తదుపరి పరిణామాలు అనంతరం కత్తెర సురేష్ కుమార్‌ను అదనపు సమన్వయకర్తగా నియమించా రని గుర్తుచేశారు. పదవులు ఇచ్చే సందర్భంలో నాయకులు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అధిష్టానం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైసీపీ నాయకులు కొమ్మినేని రామచంద్ర రావు, ఆళ్ళ శివనాగరాజు, దావులూరి రాము, తోకల సరోజినీ, నరసింహారావు, అవుతు శ్రీనివాసరెడ్డి, ముప్పాళ్ళ మనోహర్, ఉండవల్లి నరసింహారావు, జగదీష్ గునుగునూరు సాంబిరెడ్డి, మొయినుద్దీన్, బొర్రా వెంకటేశ్వర్ రెడ్డి, పసుపులేటి వెంకటరావు, రాచకొండ సాంబశివరావు, ఆకుల శివ, షేక్ హుస్సేన్, బెజ్జం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిధులతో అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తుందని, దీంతో అభివృద్ధి పనులు చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. గురువారం 53వ డివిజన్ వసంతరాయపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వసంతరాయపురంలోని కొన్ని వీధుల్లో రోడ్లు, కాల్వలు లేకపోవటాన్ని గమనించి ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో రోడ్లు, కాల్వలు ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనే ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేదని, గత ప్రభుత్వాలు కూడా నిర్వహించలేదని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూపాటి వంశీబాబు, పాపతోటి అంబేడ్కర్, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, వైసీపీ నాయకులు దూపాటి సాల్మన్, జయప్రకాష్‌రెడ్డి, చెన్నుపాటి శ్రీనివాస్, పొదిలి శ్రీను, వెంకట్, నాని, బండారు ప్రసాద్, వెంకట్రావు, ఫణి పాల్గొన్నారు.

సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలి

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను నేటి విద్యార్థులకు తెలియజేయాలని మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే ముస్తఫాలు వెల్లడించారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. గురువారం ఆర్టీసీ కాలనీలోని కన్న విద్యా సంస్థల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలను వారు ప్రారంబించారు. ఈ సందర్భంగా భోగి మంటలను ప్రారంబించి రంగురంగుల ముగ్గులను పరిశీలించి సంస్కృతి కార్యక్రమాలను తిలకించి, పిండివంటలను రుచిచూశారు. ఈ కార్యక్రమంలో కన్న మాస్టార్ డిప్యూటీ మేయర్ షేక్.సజీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్' కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 'ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని ఆ అసోసియేషన్ వ్యవస్థాపకులు షేక్.లాల్ వజీర్ గురువారం తెలిపారు. అధ్యక్షులుగా పెద్ది శివరామ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా ముప్పల రామారావు, సెక్రటరీగా వై.లక్ష్మీ, జాయింట్ సెక్రటరీగా సీహెచ్. శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా పి.వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్‌గా సరాలశెట్టి లక్ష్మీ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్‌గా రత్నం, డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్‌గా జి.శౌరయ్య, జాలివాకర్‌గా సంధ్య గౌరవ సలహాదారులుగా చెలికాని సీతారామయ్యలు ఎన్నికైయ్యారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ వాకింగ్ వల్ల లాభాలను వాకర్స్ అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లఘువరపు సత్యనారాయణ, గ్రంధి హనుమంతరావు, శ్యామల శ్రీనివాసరెడ్డి, సిద్ధార్ధ రాజా, లాఫింగ్ క్లబ్ మెంబర్ కమల, నగేశ కన్న, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీఎఫ్ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-గుంటూరు : నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే ఎస్‌టీఎఫ్ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఎస్‌టీఎఫ్ పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా 'ఎస్‌టీఎఫ్ పోలీస్ దర్బార్ డే'ను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. వారి సమస్యలను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరం కానుకగా విధులు నిర్వహించే ఎస్‌టీఎఫ్ సిబ్బందిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డీపీఓలో పనిచేస్తున్న మినిస్టీరియల్ సిబ్బందితో ఎస్‌టీఎఫ్ పోలీసుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ కె.కోటేశ్వరరావు, ఆర్‌ఐలు రాఘవయ్య, థామస్ రెడ్డి, రమేష్ కృష్ణన్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరసింహరావు, ఎస్పీ సీసీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ వేరువేరుగా చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో ఇంటింటి చెత్త సేకరణ తడి,పొడిగా వేరువేరుగా సేకరణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజారోగ్య విభాగ అధికారులతో, జూమ్ ద్వారా శానిటేషన్ కార్యదర్శులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఇంటికి తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరువేరుగా ఇచ్చేందుకు వీలుగా 3 రకాల డస్ట్ బిన్లు ఇచ్చామని, అదేవిధంగా ఇచ్చేలా వారికి తెలియ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. కొందరు కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో కార్మికులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారానే హాజరు తీసుకోవాలని, ప్రతి కార్యదర్శి ప్రజలకు హెూం కంపోస్ట్ తయారీ ప్రాధాన్యత, తయారీ విధానంపై అవగాహన కల్పించాలని అన్నారు. రామసేతు సంస్థ సక్రమంగా వ్యర్థాల సేకరణ చేయడం లేదని సచివాలయంల నుండి అందిన ఫిర్యాదు మేరకు సదరు సంస్థకు నోటీసు జారీ చేయాలని ఎం.హెచ్.ఓ.ని ఆదేశించారు. సమావేశంలో ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. కొండారెడ్డి, డి.ఈ.ఈ. హనీఫ్, యస్.యస్.లు ఆనంద కుమార్, రాంబాబు, ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-దుర్గి: ప్రమాదశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి పూరిల్లు దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన దుర్గి జంగాల కాలనీలో గురువారం మధ్యాహ్నం జరిగింది. గ్రామ రెవిన్యూ అధికారి కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పర్యా అంజమ్మ ఇటీవల డ్వాక్రా గ్రూపు నుంచి లక్షన్నర రూపాయలు రుణం తీసుకుంది. ఆ నగదు మొత్తాన్ని పూరిగుడిసెలో ఉంచి గురువారం ఉదయాన్నే అందరూ కలిసి మొక్కుబడి నిమిత్తం తెలంగాణ లోని అమ్మవారి ఆలయానికి వెళ్ళారు. మధ్యాహ్నం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి పూరిల్లు దగ్ధమైంది. ఈఘటనలో నగదు తో సహా గృహెూపకరణాలు, బట్టలు ఖాళీ పోయాయి. సమాచారం అందుకున్న విఆర్వో, పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. ఖాళీన నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈఘటనలో రూ.1.50లక్షల నగదు, రూ.1.50 గృహెూపకరణాలు, బట్టలు కలిపి సుమారు రూ.3 లక్షల అస్తి నష్టం వాటిల్లిందని విఆర్వో కోటేశ్వరరావు తెలిపారు.

పేటలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గురువారం నుంచి కలెక్టర్ శివ శంకర్ అధ్వర్యంలో అధికారులు సంక్రాంతి సంబరాలను వైభవంగా ప్రారంభించారు. నరసరావు పేట మల్లమ్మ సెంటర్ నుంచి క్లాక్ టవర్ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ వినాయకం మాట్లాడుతూ సంక్రాంతి వేడుకల సందర్భంగా నాలుగు రోజుల పాటు బ్రహ్మ నందరెడ్డి కాంప్లెక్స్, జిల్లా క్రీడల నిర్వహణ స్టేడియం తదితర ప్రాంతాల్లో సంబరాలు జరుగుతాయని వెల్లడించారు. వేడుకలు జరిగే అన్ని రోజులు దూర ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులు, సిబ్బందికి బస్ స్టాండ్ నుంచి స్టేడియం వరకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలుకు భోగి మంటలు వేడుక జరుగుతుందన్నారు. అనంతరం పూర్ణ కుంభంతో అతిధులకు స్వాగతం పలుకుతారన్నారు. ఈ కార్యక్రమంలో గంగిరెద్దుల ప్రదర్శన, హరిదాసులు, గొబ్బెమ్మలు, సన్నాయి మేళం వంటి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. శనివారం ఉదయం జిల్లా క్రీడల నిర్వహణ స్టేడియంలో పిల్లలకు భోగిపళ్ళ (రేగిపళ్ళు) పోసే కార్యక్రమంతో వేడుకలు జరుగనున్నాయని తెలిపారు. బొమ్మల కొలువులు అలకరణ కార్యక్రమం, ముగ్గుల పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. సాయంత్రం స్టేడియంలో ప్రముఖ గాయనీ, గాయకులు సునీత, దీపు, ఇండియన్ లెజెండరీ గాయని మాల్గాడి శుభ, సినీ సింగర్ సింహ లచే ప్రత్యేక పాటల కచేరీ కార్యక్రమం రాత్రివరకు జరుగుతుందన్నారు. వీటితో పాటు ఒడిశా నృత్య కళాకారులచే ఈజిప్ట్ తరహా నృత్య ప్రదర్శనలు, ప్రత్యేక కిట్స్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీనటులు శివారెడ్డి మిమిక్రి ప్రదర్శన ఆహుతులను అలరించనుందని తెలిపారు. వీటితో పాటుగా స్థానిక కళాకారుల ప్రదర్శనలు, కుటుంబ సాంప్రదాయ దుస్తుల ప్రదర్శన, వెలుగు జిలుగుల, కోలాటాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించానున్నాయని తెలిపారు. స్టేడియంలో అన్నిప్రభుత్వ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిభ కలిగిన వారు ఈ వేడుకల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఆర్.డి.ఎ పి.డి. బాలు నాయిక్ పలువురు జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరసాయి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టా బాపూజీరెడ్డి కుమార్తె డా. చిట్టా ఈశ్వర సాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాదరావు అన్నారు. ఫిరంగిపురం మండలం వైకాపా నాయకుడు చిట్టా బాపూజీరెడ్డి తన కుమార్తె డా.చిట్టా ఈశ్వరసాయి పదో వర్ధంతి వేడుకను పురస్కరించుకొని జ్ఞాపకార్థంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్‌పాల్స్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో డొక్కా ముఖ్య అతిధిగా పాల్గొని డా,ఈశ్వరసాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవగా గొప్ప సంకల్పంతో ఎంతో మంది పేద ప్రజలకు ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా నర్సరావుపేట నుంచి దంత వైద్య నిపుణులు డా,అజయ్‌కుమార్‌రెడ్డి, చెవి, ముక్కుగొంతు వైద్య నిపుణులు డా. కంజుల జగన్మోహన్‌రెడ్డి, గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి నుంచి డా.పద్మప్రియ, గుంటూరు తులసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి డా.అమర దీప్తి ప్రవళిక జనరల్ సర్జన్, డా. ప్రిన్స్ అభిషేక్. జనరల్ మెడిసిన్, డా. ప్రత్యూష ఇఎన్‌టి వైద్య నిపుణులు, డా. సుభాష్ భరద్వాజ్‌రెడ్డి పల్మనాలజిస్ట్, డా. శ్వేత వెలిదండ్ల పిల్లల వైద్య నిపుణులు మెగా వైద్య శిబిరంలో పాల్గొని సుమారు 20వేల మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో అతిథులు గౌరవ అతిథులు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, గొల్లపాలెం గ్రామానికి చెందిన ఎక్సైజ్ సి.ఐ.దాసరి బాలయ్య, సయ్యద్ హబీబుల్లా, వీరారెడ్డి, గడ్డం రాంబాబు, ఫిరంగిపురం ఎంపిపి షేక్.షహెలా నర్గీస్, జడ్పీటీసి దాసరి కత్రేణమ్మ, చిట్టా అంజిరెడ్డి, పెరికల చిన్న, స్కూల్ కరస్పాండెంట్ మరియు బాలయేసు కథెడ్రల్ దేవాలయ విచారణ గురువులు రెవ.డా. పామిశెట్టి బాలస్వామి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, చేవూరి రామ్మోహన్‌రెడ్డి, షేక్ సలీమ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ట్రస్ట్ చైర్మన్ చిట్టా భరద్వాజ్‌రెడ్డి, జిల్లా, స్థానిక మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు 'స్వామి వివేకానంద'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ నాయకులలో స్వామి వివేకానంద ఒకరని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ కొనియాడారు. గుంటూరు ఆటోనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద కేవలం ఆధ్యాత్మిక మనస్సు కంటే ఫలవంతమైన ఆలోచనాపరుడు అని కీర్తించారు. గొప్ప వక్తగా..ఉద్వేగభరితమైన దేశభక్తుడుగా కూడా కొనియాడబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ మాగంటి సుధాకర్ యాదవ్, బీజేపీ నాయకులు మకుటం శివ, భీమనేని చంద్రశేఖర్, కుమార్ గౌడ్, మాధవరెడ్డి, పోతురాజు వెంకట్, సురేష్‌కుమార్ జైన్, మోతే శేషగిరిరావు, దినేష్ జైన్, కైలాష్ జైన్‌బాబు, అంకాల శ్రీనివాసరావు, రాజేష్ తదితరులు ఉన్నారు.

తెలుగు పాటకు గోల్డెన్ గ్లోబ్ పురస్కారం గర్వకారణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు పాట ప్రతిష్టాత్మక గోల్డెన్ రోబ్ పురస్కారం గెలుచుకోవటం తెలుగు వారందరికీ గర్వకారణమని సినీ రచయిత, దర్శకులు కనగాల జయకుమార్ అన్నారు. గురువారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో సమావేశమైన గాయనీ, గాయకులు ఓ తెలుగు పాటకు విశ్వఖ్యాతి రావటం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. జయకుమార్ మాట్లాడుతూ ప్రేక్షకుల మనసుల్ని దోచి ఆస్కార్ పురస్కారాలుపై గురుపెట్టిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ సంచనాల దిశంగా పయనిస్తోందని, అందులో భాగమే ఈ గోల్డెన్ గ్లోబ్ పురస్కారమన్నారు. గాయకులు ఎ.రత్నజీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ బ్రిటీష్ పాలకులుపై కలిసి చేసిన పోరాటమే ఇతివృత్తంగా నిర్మించిన ఈ ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని పాటకు ప్రతిష్టాత్మక పురస్కారం రావటం దేశభక్తులు, భారతీయులందరికీ గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు నాటునాటు పాటను ఆలపించారు. కొండా శివరామిరెడ్డి, భాగ్యలక్ష్మీ, రాజశేఖర్, మల్లేశ్వరరావు, గోవిందమ్మ తదితరులు ఉన్నారు.

మోడరన్‌లో ముందస్తు సంక్రాంతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని మోడరన్ పాఠశాల గాంధీపేట క్యాంపెస్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ కుటుంబ సభ్యులు చేబ్రోలు సుజాత, చేబ్రోలు ప్రత్యూష, చేబ్రోలు మస్తాన్ రావు, చేబ్రోలు వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ జి రాజ్యలక్ష్మి పూజ చేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. భోగి పళ్ళు పోసి చిన్నారులను ఆశీర్వదించారు అనంతరం భోగి మంటలు వేసి హరిదాసు, కోలాటం, నృత్య కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు .సంక్రాంతి ముగ్గుల పోటీలలో విజేతలకు చిలకలూరిపేట జెడ్పీటీసీ సభ్యురాలు కోడె సుధారాణి బహుమతి ప్రధానం చేశారు.

రోడ్డు ప్రమాదంలో పాత్రికేయుడు మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండలం బోయపాలెం వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్లపు శివపోలయ్య (38) (స్వాతంత్ర్య భారత్) ఛానల్‌కు చెందిన పాత్రికేయుడు(ఎండి) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు మండలంలోని మైదవోలు గ్రామనివాసి. గుంటూరు వైపు వెళ్తున్న గుంటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, బైక్ బోయపాలెం ఫ్లైఓవర్ వద్ద ఢీకొన్న సంఘటనలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించాలని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు తదితర సమస్యలు తన దృష్టికి వచ్చాయని అన్నారు. వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నరసరావుపేట రూరల్, మున్సిపాలిటీ పరిధిలో గల కొన్ని విద్యుత్ లైన్లను ఈ మండలంలో కలపవలసిన అవసరముందని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వచ్చిన విద్యుత్ అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ సియండి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ సదస్సులో విద్యుత్ సమస్యలపై 56 అర్జీలు వచ్చినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం బాలనాగమ్మ, గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, ఎంపిటిసి తన్నీరు శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సరస్వతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకాలోని యువజన నగర్‌లో గల సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకాకాలోని పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, భవిష్యత్తులో మరింతగా సేవా కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

మైనార్టీ విభాగం అధికార ప్రతినిధిగా అల్లావుద్దీన్

విశాలాంధ్ర-పెదకాకాని: మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన షేక్ అల్లావుద్దీన్‌ను టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం అధికార ప్రతినిధిగా టిడిపి సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్ బుధవారం నియమించడం జరిగింది. పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సూచన మేరకు ఈ నియామకం జరిగిందని తన నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరు అభినందనలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని షేక్ అల్లావుద్దీన్ గురువారం ప్రకటనలో తెలిపారు.

పవన్ కళ్యాణ్‌తోనే యువతకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : దశాబ్దాల కాలంగా రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం యువశక్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఉక్కు నరాలు, ఇనుప కండరాలు ఉన్న యువత కోసం స్వామి వివేకానంద పరితపించారన్నారు. ఏ దేశానికైనా వెన్నుముక యువతేనని, జాతికి తరగని ఆస్తి యువతరమేనని అలాంటి యువత భవిష్యత్‌ను నేటి రాజకీయ నేతలు అగమ్యగోచరంగా మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షర్ఫుద్దీన్, మెహబూబ్ భాషా, కోనేటి ప్రసాద్, గోపిశెట్టి రాజశేఖర్, వడ్డె సుబ్బారావు, బిల్లాల హేమంత్ కుమార్, ఆళ్ళ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానందుని శోభాయాత్ర

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా అమరావతిలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద 161వ జయంతి ఉత్సవాలను గురువారం నిర్వహించారు. అందులో భాగంగా యువజన దినోత్సవం, స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా శిశుమందిర్ నిర్వహకులు, ఆచార్యులు, పాఠశాల సమితి అధ్యక్షులు పులిపాటి పవన్ కుమార్, కార్యదర్శి వారణాసి వెంకటేశ్వర శర్మ, పట్టణ పురోహితులు కౌశిక ప్రసాద్, భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దిధాత్రి నారాయణ, కోలా వెంకటేశ్వరరావు, గోగినేని వెంకటరమణ, చెన్న నరసింహారావు, జనసేన మండల ఉపాధ్యక్షుడు రాయి సత్యనారాయణ, గాజుల నరేంద్ర, సొలస రవి, కోలా మల్లికార్జున్, కొలా వెంకన్న, ధరణికోట రామాలయ అధ్యక్షులు జనార్ధన్, వైసీపీ నాయకులు పట్టీల శ్రీనివాస్, శిశుమందిర్ విద్యార్థులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి స్వామి వివేకానంద బోధనలను వినిపించారు. అమరావతి పురవీధులలో అత్యంత ఘనంగా స్వామి వివేకానందుని శోభాయాత్ర నిర్వహించారు.

తెనాలిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-తెనాలి: పట్టణంలో పరిసర ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా విస్తృతంగా గురువారం నిర్వహించుకున్నారు. స్థానిక నెహ్రూనికేతన్ విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమములో తెనాలి శాసనసభ్యుడు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుని, గురువులు, తల్లిదండ్రులను గౌరవిస్తూ సమగ్రాభివృద్ధితో ముందుకు సాగినట్లైతే జీవితంలో సునాయాసంగా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. గీతాకాంత్ పర్యవేక్షణలో అద్భుతంగా జరిగాయి. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ముత్యాల ముగ్గులు, రతనాల రంగవళ్ళులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టారు. హరిదాసులు, గంగిరెద్దులు శ్రీవేంకటేశ్వరులు ఆలయం, గ్రామదేవత ఆలయం, యాగశాల, కోడిపందాలు, కుప్పనూర్పిడి, ఎడ్లబండి సోదెమ్మ వేషధారణలో గ్రామీణ సంక్రాంతి శోభను కళ్ళకు కట్టినట్లు చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ పిల్లల తలపై భోగిపళ్ళు పోసి ఆశీస్సులు అందించారు. అనంతరం బాలబాలికలు సంక్రాంతి పాటలకు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమములో నెహ్రూనికేతన్ వ్యవస్థాపకులు ప్రకాశరావు, రంగలక్ష్మీ దంపతులు, ఉపాధ్యాయులు, బాలబాలికలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌విఆర్ ఇంజనీరింగ్ కళా శాలలో సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ ఆధ్వర్యంలో జరిగాయి కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు సంక్రాంతిని కళ్ళకు కట్టినట్లు చూపించారు. ప్రిన్సిపల్ ఎ.రామారావు, సుధాకర్‌లు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్థానిక స్కూల్ ఆఫ్ రాయల్స్‌లో ప్రిన్సిపల్ యస్.పద్మావతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పట్టణములోని వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ఉత్సవాలు జరుపుకున్నారు.

సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్టీఆర్ ప్రాంగణం నందు సంక్రాంతి పడుగని పురస్కరించుకొని సంప్రదాయాలు ఉట్టిపడేలా నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాలలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. నగర పాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో సందేశాత్మక ముగ్గులలో ఎంపికైన మొదటి, ద్వితీయ మరియు తృతీయ విజేతలకు ప్రత్యేక బహుమతులను అందించనున్నట్లు తెలియచేశారు. కావున ఆసక్తి కలిగిన మహిళలు, విద్యార్ధిని విద్యార్థులు హిందూ సాంప్రదాయాన్ని ఇనుమడింప చేసే ముగ్గుల పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాల ప్రత్యేక పర్యవేక్షనాదికారి, నగర్ పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ, ముగ్గుల పోటీలకు వచ్చేవారు వాటికి సంబంధించిన ముగ్గులు రంగులు తదితర వస్తువులతో పోటీలకు హాజరవ్వాలన్నారు. పోటీలను ఉదయం 8 గంటల నుండి ప్రారంభిస్తామని, పోటీలో పాల్గొనదలచిన వారు ముందుగా వచ్చి ప్రాంగణంలో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సందేహాలేమైన ఉన్న యెడల ఈవెంట్ కొ ఆర్డినేటర్ కాసుల కృష్ణం రాజు ఫోన్ నెంబర్ 9440752052 సంప్రదించాలన్నారు. శుక్రవారం క్రీడా ప్రాంగణం నందు ఉదయం మ్యూజికల్ చైర్ గేమ్స్, పాటల పోటీలు, మిమిక్రీ, మ్యూజిక్, మైమ్ పోటీలు, సాయంత్రం రుద్రకలాక్షేత్రం వారి కర్ర సాము ప్రదర్శన, నాట్య విశారద మాచిరాజు రాజేష్ కూచిపూడి, జానపదం, భారత నాట్యం ప్రదర్శన, కాసుల కృష్ణారావు, అంజన్ కుమార్ గార్లచే మిమిక్రీ ప్రదర్శన, టాకింగ్ డాల్, మ్యాజిక్ షో తదితర ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు.

తిరుమలలో గదుల అద్దె రేట్లు పెంపు అన్యాయం

విశాలాంధ్ర-వినుకొండ: తిరుమలలో అద్దె గదుల రేట్లను మూడు నాలుగు రెట్లు పెంచడం అక్రమం. సామాన్య భక్తులను తిరుమల రాకుండా దేవుడికి దూరం చేసే కుట్ర పూరిత చర్య అని భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. తిరుమలలోని నారాయణగిరి రెస్ట్ హౌస్ 150 రూపాయలు ఉన్న ధరను ఏకంగా 1700 కి పెంచడం, 750 రూపాయలు ఉన్న గది అద్దెను 2200 కీ పెంచడం సామాన్య భక్తులు తిరుమల రాకుండా చేయడం కోసమేనని, పాలకమండలి తిరుమలను వ్యాపార కేంద్రంగా మారుస్తుందని ఇది హిందూ ధర్మం మీద దాడిగానే భావించవలసి వస్తున్నదని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా అతి ఎక్కువగా హుండీ ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులు హుండీలో వేసిన డబ్బులతోనే గదులు నిర్మాణము మెయింటినెన్స్ జరుగుతున్నప్పటికీ కేవలం భక్తులను దూరం చేయాలనే ఉద్దేశంతోనే ఈ ధరల పెంపు ఉందని టిటిడి పాలకమండలి తీసుకున్న ఈ నిర్ణయాలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ ప్రకటనపై పట్టణ శాఖ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ లెలిన్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పెండ్యాల శ్రీనివాసరావు , జిల్లా కార్యదర్శి పి వీ చలపతిరావు, మాజీ అధ్యక్షులు మేడం రమేష్, ఉపాధ్యక్షులు సుధా, గణేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు కోట వెంకట సుధాకర్ దేసు వెంకట లక్ష్మీనారాయణ పట్టణ కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు తదితరులు .

ఫార్మా క్రికెట్ ఛాంపియన్స్ విజేత 'నిప్స్'

విశాలాంధ్ర-గుంటూరు : 'ఫార్మా క్రికెట్ చాంపియన్స్ టౌర్నమెంట్-2కే23' జాతీయ స్థాయి క్రికెట్ ట్రోఫీని నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు గెలుపొందింది. విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో గురువారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 'ఫార్మా క్రికెట్ చాంపియన్స్ టౌర్నమెంట్-2కే23' జాతీయ స్థాయి పోటీల క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ముగింపు పోటీలకు ముఖ్యఅతిథిగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తరచూ క్రీడల్లో పాల్గొంటే ఎనలేని ప్రయోజనాలు సొంతమవుతాయన్నారు. విద్యార్థులు ఓటమినే విజయానికి తొలి మెట్టుగా మలుచుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో పోటీతత్వం కలిగి ఉండాలని, బలమైన దేశం కావాలంటే అది ఒక క్రీడలతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం గెలుపొందిన జట్ల సభ్యులకు ట్రోఫీలు అందించారు. టోర్నీలో ఉత్తమంగా రాణించిన క్రీడాకారులను అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కోరు వివరాలు: టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. లక్ష్యచేధనలో నిప్స్ ఫార్మసీ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 117 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్‌లో నిప్స్ ఫార్మసీ కళాశాల ఆటగాడు నవీన్ 57 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. టోర్నీలో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా సందీప్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల), బెస్ట్ బౌలర్‌గా ప్రశాంత్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల), బెస్ట్ ఆల్‌రౌండర్‌గా ప్రశాంత్(విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల) నిలిచారు.

గదుల అద్దె పెంపును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : తిరుమల తిరుపతిలో భక్తులకు ఇచ్చే వసతి గదులు అద్దె పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం వసతి గదులకు అద్దె పెంపు నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని, శ్రీశైల దేవస్థానం ప్రసాదాల కోసం వాడే వస్తువుల సరఫరా కాంట్రాక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ పాటిబండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి భక్తులు ఎంతో వ్యయప్రయాసాలతో ఓర్చి వస్తుంటారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు చూడాల్సిన బాధ్యత దేవస్థానానిదేనన్నారు. అందులో ఏ రకమైన వ్యాపార ధోరణి ఉండరాదన్నారు. దేవస్థానం భక్తుల వసతికి ఇచ్చే అద్దె ధరలను మూడింతలు పెంచి భక్తులపై ఆర్థిక బారం మోపడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడు యడమ రాజేష్, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగా, కుమార్ గౌడ్, భీమినేని చంద్రశేఖర్, ఉయ్యాల శ్యాంపరప్రసాద్, అనుమోలు ఏడుకొండలు గౌడ్, మైలా హరికృష్ణ, రోశయ్య, నమ్రత, సురేష్ జైన్, ప్రసాదు, అంకాల శ్రీను, దారా అంబేద్కర్, కొత్తూరు వెంకట్, బుల్లిబాబు, ఈశ్వర్ నాయిడు, మంత్రి సుగుణ, దుంపా కరుణశ్రీ, కోలా రేణుకా దేవి, ఏలూరి లక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలి



విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ హాజరు ప్రవేశ పెట్టి 2 నుంచి అమలు చేయాలని ఆదేశించారని కెనాల్ వర్కర్స్ విభాగంలో లస్కర్లు తగినంత సిబ్బంది లేకపోవడం వలన సుమారు 20 కిలోమీటర్ల దూరంలో విధులకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కాలువల మీద విధులు నిర్వర్తిస్తుంటారు. మేజర్లు ఆపరేట్ చేయటానికి ఒక్కొక్కసారి ఉదయం 6 గంటలకే వెళ్ళవలసి వస్తుందన్నారు. కాలువల మీద అడ్డులు తీసి చివరి భూముల వరకు నీళ్ళు పంపడానికి నీటి శౌర్యాన్ని అరికట్టడానికి ఈ సమయంలో కాలువల మీదనే కాలయాపన జరిగిపోతుంది. ఒక్కొక్కసారి ఈ సమస్యల వలన రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు సమయం కూడా పట్టవచ్చు. అందువలన ఈ సమయంలో లస్కర్లు, ఫీల్డ్ లెవల్ వర్కర్స్ ముఖ హాజరును వినియోగించడం అనేక రకాల ఇబ్బందులు కారణమవతాయి. అంతేకాకుండా వీరు క్రింది స్థాయి విద్యా విధానం కలిగిన వారు కావటం వలన స్మార్ట్ ఫోన్లను వినియోగించడం కూడా తెలియని పరిస్థితి, కొన్ని ప్రాంతాలలో ఫోన్ సిగ్నల్స్ కూడా రాలేని కారణంగా క్షేత్రస్థాయిలో ఉన్న వీరందరికీ లస్కర్లకు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ గురువారం పట్టణంలోనే ఎస్ఎస్‌పీ డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్‌కు ఓ అండ్ ఎం డివిజన్ సత్తెనపల్లి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, కేంద్ర కమిటీ కార్యదర్శి కంబాల శ్రీనివాస్‌లు వినతిపత్రాన్ని సమర్పించారు. సభ్యులు కట్టా శంకర్, షేక్ జానీ, కంబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.